క్లుప్తంగా

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాభిమానులు, కళాపోషకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని రిక్కాబజార్, నెహ్రూనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మెయింటెనెన్స్, అభివృద్ధి పనులు ఉండడంతో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. దీంతో వైరారోడ్, నెహ్రూనగర్, జెడ్పీ సెంటర్, జమ్మిబండ మెయిన్‌రోడ్, మోమినాన్ స్కూల్, నిజాంపేట, రాతి దర్వాజ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండనుందని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంగ్లిష్ 2, కెమిస్ట్రీ 1 పోస్టు ఖాళీగా ఉన్నాయని, ఇంగ్లిష్ బోధించేందుకు ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ విద్యా అర్హత ఉండాలని, కెమిస్ట్రీకు ఎంఎస్సీ కెమిస్ట్రీ, బీఈడీతో పాటుగా ఐఐటీ, నీట్ బోధించు సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 23న ఉదయం 10.30 గంటలకు కళాశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వచ్చి డెమో ఇవ్వాలని సూచించారు.

గురుకులాల ప్రవేశాలకు..

నేలకొండపల్లి: 2025–26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి సూచించారు. ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

సీపీఐతోనే ప్రజా సమస్యల పరిష్కారం

ఖమ్మంరూరల్: పేదలు నిత్యం ఎదుర్కొనే సమస్య పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని ఆ దిశగా సీపీఐ ఎల్లప్పుడూ ముందుంటుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలంలోని ఏదులాపురంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే సీపీఐ వందేళ్ల వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు గణపారపు, నాగయ్య, మిడకంటి చినవెంకటరెడ్డి, పొన్నెకంటి చక్రవర్తి, రామకృష్ణ, మేళ్లచెరువు రవి, శ్రీనాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

సన్మానం..

కామేపల్లి: కామేపల్లికి చెందిన దివ్యాంగుడు పూజల శివకృష్ణ ఇటీవల జంతుశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టాను సాధించడంతో స్థానికులు శనివారం శివకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డు కాదని శివకృష్ణ నిరూపించాడని, ఆయనను నేటి సమాజం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోటగిరి రాము, పోలూరి రామచంద్రయ్య, దీవెల నరసింహారావు, ముక్తి సాంబశివరావు, ఆళ్ల రాము, చిలుముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఖమ్మం సహకారనగర్: ఇటీవల విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ పి.హైమావతి కుటుంబానికి టీఎస్ సీపీఎస్ ఈయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి సంఘం జిల్లా శాఖ ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం అందించినట్లు ఆ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఉద్యోగులు విజయలక్ష్మి, వీరస్వామి, మల్లికార్జునరావు, నిర్మల పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకుడు

ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ గెలుపు కోసం కృషి చేసిన తనకు నామినేటెడ్ పదవి కేటాయించాలని జిల్లాకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి సీఎంకు తన బయోడేటా ఫామ్‌ను అందించారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

క్రిస్మస్ సందడి..

నగరంలో క్రిస్మస్‌సందడి మొదలైంది. క్రైస్తవులు సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడంతో పాటు వేడుకల నిమిత్తం బహుమతులు, క్రిస్మస్ ట్రీలు, శాంతాక్లాజా బొమ్మలను కొనుగోలు చేస్తున్నారు. నూతన వస్త్రాల కోసం షాపింగ్ మాళ్లను సందర్శిస్తుండడంతో శనివారం పలు కూడళ్లు సందడిగా మారాయి. – స్టాఫ్ ఫొటోగ్రాఫర్


అమ్మకానికి సిద్ధంగా ఉన్న క్రిస్మస్ స్టార్‌లు


దుకాణంలో అమ్మకానికి ఉన్న గంటలు


ఏసుక్రీస్తు పుట్టిన పాకశాలలు


క్రిస్మస్ ట్రీలు


గిఫ్ట్ బాక్స్‌లు


శాంతాక్లాజ్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కూసుమంచి: కూసుమంచిలోని ఓ కల్యాణ మండపంలో శనివారం ప్రభుత్వం ఆధ్వర్యాన పాలేరు నియోజకవర్గ స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస్మస్ విందు నిర్వహించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

బేబిమూన్ పాఠశాలలో..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని బేబిమూన్ పాఠశాలలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శని వారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు పండుగ ప్రాధాన్యతను తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


వేడుకలో పాల్గొన్న పాఠశాల యాజమాన్యం

25 కల్లా సర్వే పూర్తి చేయాలి

నేలకొండపల్లి: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెల 25 కల్లా పూర్తి చేయాలని ఖమ్మం ఆర్‌డీఓ జి.నరసింహారావు ఆదేశించారు. మండలంలోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాల్లో శనివారం సర్వేను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించాలని సూచించారు. సర్వేలను ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. చిన్న గ్రామాల్లో సర్వే పూర్తయిన సిబ్బందిని మేజర్ పంచాయతీలకు కేటాయించి అదనపు లాగిన్‌లు ఇచ్చి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.మానిక్‌రావ్, ఎంపీడీఓ ఎం.యర్రయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అల్లం రవి, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన..

కూసుమంచి: మండలంలోని మల్లేపల్లి, గట్టుసింగారం, కూసుమంచి గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం ఖమ్మం ఆర్డీఓ జి.నర్సింహారావు పరిశీలించారు. సిబ్బంది యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తుండగా పరిశీలించి సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఇంటికి వెళ్లి పారదర్శకంగా సర్వే చేయాలని చెప్పారు. సర్వేను నిర్దిష్ట సమయానికి పూర్తిచేయాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


మోటాపురంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ

'చరిత్రలో మైలురాయిగా భూభారతి'

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్‌ఓఆర్ భూభారతి చట్టం రెవెన్యూ చరిత్రలో మైలురాయిగా మిగిలిపోనుండగా, రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు అన్నారు. నూతన చట్టాన్ని స్వాగతిస్తూ శనివారం ఖమ్మంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రావు మాట్లాడుతూ చట్టాన్ని తీసుకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ వీఆర్వోలు జానీమియా, వజ్జా రామారావు, ధరావత్ భాస్కర్, నెల్లూరి లవన్‌కుమార్, శీలం వెంకటేశ్వర్లు, బాలరాజు, వాంకుడోత్ వెంకన్న, ఉపేందర్, చిన్న వీరభద్రం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్ తదితర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్.నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మంచుకొండ గ్రామంలో ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాతా పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర బస్సు జాతా ఈ నెల 26న ఖమ్మం జిల్లాకు వస్తున్న నేపథ్యాన నగరంలో ప్రదర్శనతో పాటు భారీ సభ నిర్వహించనున్నామన్నారు. ఆశా యూనియన్ అధ్యక్షురాలు జల్లారపు మంగ, నాయకులు విజయ, గీత తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ధ్యాన దినోత్సవం


ఖమ్మంరూరల్: ఖైదీలచే ఆసనాలు వేయిస్తున్న యోగా మాస్టర్

ఖమ్మంరూరల్/ఖమ్మంమయూరిసెంటర్(ఖమ్మంమామిళ్లగూడెం)/తిరుమలాయపాలెం: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని మండలాల్లోని విద్యాలయాలు, ధ్యాన కేంద్రాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈనేపథ్యా ఖమ్మంరూరల్ మండలం రామన్నపేటలో గల జిల్లా జైలు ఆవరణలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యాన, ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సిద్ధార్థ యోగ విద్యాలయం యోగా మాస్టర్ కోదండరావు ఆధ్వర్యాన, తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం ఆధ్వర్యాన ధ్యాన శిక్షణా శిబిరాలు నిర్వహించి ధాన్య ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ధాన్యం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో జైలు సూపరింటెండెంట్ శ్రీధర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిర్వాహకుడు పి.వెంకట్, జైలర్లు జి.లక్ష్మీనారాయణ, సుభాష్, యోగా సాధకులు కృష్ణమూర్తి, వేణు, మధార్, నిర్మల,హారతి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు, రోటరీ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, దూడల ప్రదర్శన విజయవంతమైంది. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందును తాగించి మందులు పంపిణీ చేశారు. బలంగా ఉన్న దూడలకు చెందిన రైతులకు బహుమతులు అందించారు. అనంతరం చెరువు మాధారం పశువైద్యశాల వైద్యాధికారి సాహిత్య మాట్లాడుతూ.. రైతులు పశు సంపదతో ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ జె.శంకరయ్య, గోపాల మిత్రలు నరసింహారావు, పాండురంగయ్య, తాజ్ పాషా, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.


బస్ సౌకర్యాలు మెరుగుపర్చాలి

తిరుమలాయపాలెం: విద్యార్థులకు బస్ సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరుతూ శనివారం ఖమ్మం డిపో సూపరింటెండెంట్‌కు పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యాన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడగా.. నాయకులు సాగర్, భాను, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం మామిళ్లగూడెం/తిరుమలాయపాలెం: సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. మద్దతుగా జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలల వద్ద విద్యార్థులతో కలిసి ప్రత్యక్షంగా నిరసనలు చేస్తామని తెలిపారు. నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు కేజీబీవీ పాఠశాలల వద్దకు వెళ్తే అక్కడి ఎంఈఓలు ప్రభుత్వానికి తొత్తులుగా మారి నాయకత్వాన్ని విద్యార్థులతో మాట్లాడకుండా చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే విద్యార్థులకు పాఠాలు బోధించేలా ఎంఈవోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, త్రినాథ్, ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సమగ్ర ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా తిరుమలాయపాలెం కేజీబీవీ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు విద్యాబోధన అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, మండల నాయకులు జగన్, మనోజ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన


నేలకొండపల్లి: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయా మండలకేంద్రాల్లో శనివారం అఖిలపక్షం ఆధ్వర్యాన అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈనేపథ్యాన నేలకొండపల్లిలో కేవీపీఎస్ జిల్లా నాయకుడు పిం.నాగేశ్వరరావు, తిరుమలాయపాలెంలో అఖిలపక్షం నాయకులు అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేసి భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రకాషం, మల్లేశ్వరరావు,భాస్కర్, స్టాలిన్, పి.భిక్షం, హనుమంతరావు, నరసయ్య, యాదగిరి, మల్లయ్య, రామకృష్ణ, సుధాకర్, రమణ, రాంబాబు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఖమ్మంమయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): విద్యార్థి పోరాటాలే సమస్యల పరిష్కార మార్గాలని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర నాయకుడు రాయల రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజం మార్పు కోసం ప్రగతిశీల విద్యార్థులుగా విద్యార్థులను చైతన్యం చేస్తూ పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచారు కానీ పాత బకాయిలు విడుదల చేయలేదని, విద్యార్థులకు అనుగుణంగా బస్ సౌకర్యాలు కల్పించాలని, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వినయ్, శ్రీకాంత్, పృథ్వి, సందీప్, చంద్రశేఖర్, శ్రీను, యశ్వంత్, ప్రసాద్, అశోక్, సాధిక్, వెంకటేష్, త్రివేణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయల రవికుమార్

'స్మార్ట్ కిడ్జ్'లో ఇన్‌స్పైర్

ఖమ్మంసహకారనగర్: నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇన్‌స్పైర్ – 2024 కార్యక్రమాన్ని డీఎంఅండ్‌హెచ్‌ఓ కళావతిబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్‌పోలు దోహదపడతాయన్నారు. ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో 200లకు పైగా నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్‌స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడగా.. స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో 'చిన్నారులతో ముచ్చట్లు'

రఘునాథపాలెం: స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన చిన్నారి కార్యక్రమంలో భాగంగా 'చిన్నారులతో ముచ్చట్లు' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ ప్రతినిధి సరికొండ శ్రీలక్ష్మి విద్యార్థులకు బాల్య వివాహాలు, మంచి, చెడు స్పర్శలు, చిన్నపిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, ఇంటర్‌నెట్ దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇటువంటి అంశాలపై ఫిర్యాదులకు 1098 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, వైస్ ప్రిన్సిపాళ్లు మిట్టపల్లి నరసింహారావు, మాలోతు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మిలీనియం'లో నాలెడ్జ్ ఫెయిర్


నాలెడ్జ్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న డీఈఓ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని మిలీనియం పాఠశాలలో శనివారం నిర్వహించిన నాలెడ్జ్ ఫెయిర్ కార్యక్రమాన్ని డీఈఓ సోమశేఖర్‌శర్మ, ఖమ్మం అర్బన్ ఎంఈఓ శైలజలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు నాలెడ్జ్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు 500లకు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించగా.. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహీద్ అలీ, ప్రిన్సిపాల్ తబుసమ్, జీనత్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బషీర్‌అలీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'విన్‌ఫీల్డ్'కు అవార్డు


అవార్డు అందుకుంటున్న యాజమాన్యం

ఖమ్మంసహకారనగర్: ఏషియా టుడే హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి ప్రైడ్ ఆఫ్ నేషన్–2024 కార్యక్రమంలో తమ పాఠశాలకు ది బెస్ట్ స్కూల్ విత్ అకడమిక్ ఎక్సలెన్స్ ఇన్ తెలంగాణ అవార్డు లభించినట్లు విన్‌ఫీల్డ్ హైస్కూల్ డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. ఈ అవార్డును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నట్లు చెప్పారు.

పాఠశాలల్లో మాథ్స్ డే

ఖమ్మం సహకారనగర్: నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ప్రముఖ గణిత మేధావి రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితంపై పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

'బ్లూమింగ్ మైండ్స్' వార్షికోత్సవం


ఖమ్మం అర్బన్: నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కల్నల్ భద్ర, కల్నల్ నవీన్‌యాదవ్, డీఈఓ సోమశేఖరశర్మ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ చిన్నతనం నుంచే చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ బి.సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ అశోక్‌రెడ్డి, డైరెక్టర్ గౌతమ్‌రెడ్డి మాట్లాడగా.. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆహార దినోత్సవ ఎగ్జిబిషన్

తెలంగాణ ఆహార దినోత్సవ వేడుకలను శనివారం విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యాన విద్యార్థుల తల్లులు వివిధ రకాల ఆహార పదార్థాలను పాఠశాలకు ప్రదర్శన నిమిత్తం పంపించగా.. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అంతేకాక ఆదివారం జరిగే గణిత దినోత్సవం కోసం విద్యార్థులు పలు రకాల మ్యాథ్స్ ప్రదర్శలు తయారు చేసి ప్రదర్శించారు. – సాక్షి నెట్‌వర్క్


రఘునాథపాలెం పాఠశాలలో వేడుకలు

జననేత జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు


ఖమ్మం: రక్తదానం చేస్తున్న వి.వెంకటాయపాలెం యువకులు


ఖమ్మం: ముస్తఫానగర్‌లో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న అభిమానులు


ఖమ్మం 16వ డివిజన్ అగ్రహారంలో వేడుకలో పాల్గొన్న అభిమానులు

ఖమ్మంమయూరిసెంటర్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ అభిమానులు శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ముస్తఫానగర్‌సెంటర్‌లో యువకుల కేరింతలతో కేక్ కట్ చేశాక నగరంలోని పలు ప్రాంతాల్లో బైక్, ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వి.వెంకటాయపాలెంలో స్థానిక యువతతో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అదేవిధంగా నగరంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ అభిమానులు లక్కినేని సుధీర్‌బాబు, ఆలస్యం సుధాకర్, తుమ్మ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు మర్రి శ్రీనివాస్, గుండెపునేని ఉదయ్‌కుమార్, ఆలూరి రాజవర్ధన్‌రెడ్డి, నాగరాజు రెడ్డి, ఘనపారపు మురళి, బానోతు రమేష్, గుగులోత్ ప్రవీణ్, బానోతు లాల్‌సింగ్, మూడు అశోక్, బానోతు వినోద్, బోడ శివ, తేజావత్ సామిల్ నాయక్, చంఅదకాంత్, కిరణ్‌కుమార్, శోభన్, ఘనపారపు సురేష్, పసంగులపాటి రాఘవ, మందడపు వెంకటేశ్వరరావు, కొత్త బాలాజీ, అల్లిక వెంకటేష్, బోయిన ఉపేందర్, మదార్ సాహెబ్, సామినేని రవి, సరికొండ రామరాజు, అజ్మీర అశోక్, పాలిమేర బ్రాహ్మరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● తిరుమలాయపాలెం/కామేపల్లి: తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామంలో శనివారం అర్ధరాత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా స్వీట్, పండ్లు పంచి తమ అభిమానాన్ని చాటుకోగా జడల రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కామేపల్లిలో జగన్ అభిమానులు పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, సింగం యశ్వంత్, మల్లికంటి కృష్ణమూర్తి, షేక్ అమ్మద్ భాషా, నిమ్మల వెంకటేశ్, గంగధరపు చారి, ఉప్పు అంజి,సాయి, అట్కారి నెహ్రూ, మొగిలిచర్ల మల్లిఖార్జున్‌రావు, వెంకటేశ్, భట్టు మోహన్, ఎర్రబోడు కిషోర్ తదితరులు వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా నగరంలోని 16వ డివిజన్ అగ్రహారం, కొత్తూరు కాలనీల్లో తుమ్మ అప్పిరెడ్డి ఆధ్వర్యాన కేక్‌లు కట్ చేశారు. ఈ వేడుకల్లో ఆదూరి రాజవర్ధన్ రెడ్డి, తుమ్మ సురేందర్‌రెడ్డి, ఆలస్యం సుధాకర్, గుండెపునేని ఉదయ్‌కుమార్, ఎం.క్రిష్టారెడ్డి, పసుపులేటి పాపయ్య, పగిళ్ళ శ్రీను, పి.సాంబయ్య, జి.గోనేశ్వర్‌రెడ్డి, పి.భరత్‌రెడ్డి, పి.గోపిరెడ్డి, కె.గోపిరెడ్డి, పి.రాఘవలు, శ్రీనివాసరావు, బొడ్డు ఉపేందర్, ఇ.సురేష్, సీహెచ్ బ్రహ్మం, బి.యశ్వంత్‌రెడ్డి, జి.లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కామేపల్లి: కేక్ కట్ చేస్తున్న అభిమానులు


తిరుమలాయపాలెం: పాతర్లపాడులో..